నవభూమి
హైదరాబాద్
10 ఆగస్టు,2025 ఆదివారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in

# ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారు

## మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:** విద్య ద్వారానే విముక్తి సాధ్యమవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరం, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీతక్క హాజరై మీడియాతో మాట్లాడారు. మన మూలాలు కాపాడుకోవాలి.. ఆదివాసీల హక్కులు, అస్తిత్వం కోసం, ఆదివాసీలకు జరుగుతున్న మంచి చెడులను చర్చించుకునేందుకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఒక మంచి వేదిక మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి గొప్పతనం, మూలాలు, సంస్కృతి జీవన విధానాలను ఎప్పుడు మర్చిపోకుండా కాపాడుకోవాలి ఆమె సూచించారు. మన మూలాలు ఉంటే మనకు అస్తిత్వమని తెలిపారు. అందుకే మన మూలాలను కాపాడుకోవాలన్నారు. హక్కులను తెలియజేయండి.. దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని సీతక్క చెప్పారు. రాజ్యాంగం లేకపోతే మనకు రాజ్యాంగ ఫలాలు అందవని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు అటవీ ప్రాంతాల్లో నీళ్లు, నిధులు అడవులను ఆక్రమిస్తున్నాయని మండిపడ్డారు. ఆ విషయాన్ని ప్రశ్నిస్తే ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులు తెలియని వాళ్ళు చాలామంది ఉన్నారు. వారికి హక్కులను



తెలియజేయాల్సిన బాధ్యత ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ సంఘాలదే అని ఆమె సూచించారు. ఆదివాసీ చరిత్రను రికార్టు చేయండి.. తాను ఈ స్థాయిలోకి రావడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఎన్ని సమస్యలున్నా తాను విద్యను ఆపలేదని గుర్తు చేశారు. అందుకే విద్యా రంగంలో ఆదివాసీలు రాణించాలని హితవు పలికారు. ఎదిగి వచ్చిన ఆదివాసీ బిడ్డలు తోటి సమాజం కోసం కొంత సమయాన్ని వెచ్చించాలన్నారు. మీతో కలిసి నడవడానికి సిద్ధంగానే ఉంటామని పేర్కొన్నారు. ఆదివాసీ చరిత్రను తవ్వండి, పురాతన ఆనవాలను గుర్తించండి, మన చరిత్ర రికార్డ్ చేయండని ఉద్ఘాటించారు. అప్పుడే మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు బలంగా తెలియజేయగలమని చెప్పుకొచ్చింది. ప్రకృతి మీద ఆధారపడి ఎదిగే జాతి మనది. ఈ ప్రత్యేకతను మనం కాపాడుకోవాలని అని తెలిపారు. మన జాతులు అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని మంత్రి సీతక్క స్పష్టం చేసింది.

# ఆర్టీసీ స్పెషల్ బాదుడు

- పండుగ వేళ ప్రయాణానికి రెట్టింపు చార్జీలు వసూలు
- ప్రత్యేక బస్సుల పేరుతో టికెట్ రేట్లపై డబుల్ వడ్డింపు
- ప్రయాణికులతో రద్దీగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు
- ప్రైవేట్ వాహనాల్లోనూ అడ్డగోలు రేట్లు
- శివారు బస్టాండ్ల వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం
- సోషల్ మీడియా వేదికగా టీజీఆర్టీసీపై మండిపడుతున్న నెటిజన్లు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:** ఏదైన పండుగ వచ్చుడే పాపం అన్నట్టు.. ఆర్టీసీ ప్రయాణికులను దోచుకుంటోంది. స్పెషల్ బస్సుల పేరుతో రెట్టింపు ధరలు వసూలు చేస్తూ సామాన్యుడిపై తీవ్ర భారం మోపుతోంది. శనివారం రాఖీ పండుగ రోజున అటు టీజీ ఆర్టీసీ.. ఇటు ప్రైవేట్ వాహనాలు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడానికి రెట్టింపు ధరలు వసూలు చేశాయి. సిటీలోని ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రత్యేక బస్సుల పేరుతో వివిధ మార్గాల్లో రాకపోకలకు వినియోగించారు. ఈ బస్సుల్లో టికెట్ ధరలు రెట్టింపు వసూలు చేశారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం అందుబాటులో ఉన్నప్పటికీ ఆ బస్సులను పరిమిత సంఖ్యలో నడిపి ప్రత్యేక బస్సుల పేరుతో అధిక బస్సులు అందుబాటులో ఉంచి డబ్బులు దండుకున్నారు. ఎంజీబీఎస్ నుంచి కరీంనగర్‌కు వెళ్లడానికి రూ.360, ఉప్పల్ నుంచి హనుమకొండకి రూ.310, ఎల్‌బీనగర్ నుంచి సూర్యాపేటకి రూ.310 టికెట్ ధర వసూలు చేశారు. రాఖీ పండుగ దృష్ట్యా ఉదయం నుంచే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. దీంతో శివారు మార్గాలన్నీ భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యాయి. ఉప్పల్-హనుమకొండ మార్గంలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. అటు హయత్‌నగర్ ప్రధాన మార్గంలోనూ భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీనికి తోడు చాలామంది సొంత వాహనాల్లో ఊళ్లకు ప్రయాణం చేశారు. దీంతో రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. ట్రాఫిక్ క్లియర్ చేయడానికి అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొన్నారు.

**ప్రైవేట్‌లో మూడు రెట్లు చార్జీ..!**

పండుగకు ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన బస్సులు అన్నీ ఫుల్ అయిపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించగా ఇష్టారీతిన చార్జీలు వసూలు చేశారు. ఉప్పల్ నుంచి హనుమకొండ, నల్లగొండ మార్గాల్లో ప్రైవేట్ క్యాబు, వాహనాల డ్రైవర్లు.. టికెట్‌పై మూడు రెట్లు అధికంగా డబ్బులు వసూలు చేశారు. ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండటంతో డ్రైవర్ అడిగినంత ధర ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. మరోవైపు ఆన్‌లైన్‌లో ఆర్టీసీ టికెట్లు బుకింగ్ చేసుకున్న వారి నుంచి సైతం భారీగా వసూలు చేశారు. 150 కిలోమీటర్ల దూర ప్రయాణానికి సైతం రూ.600పైగా వసూలు చేశారని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. 'పండుగ రావడమే పాపం.. ప్రయాణికుల రక్తం తాగుతున్నారు' అని ఆర్టీసీ తీరుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'ఓవైపు ఉచిత బస్సు అటూ గొప్పలు చెప్పుకుంటూ.. మరోవైపు భారీగా డబ్బులు వసూలు చేయడం' ఏంటని ప్రయాణికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.




## తెలంగాణకు ప్రాధాన్యత వృద్ధి ప్రాంతాలలో

# పర్యాటకం ఒకటి





**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:** "తెలంగాణకు ప్రాధాన్యత వృద్ధి ప్రాంతాలలో పర్యాటకం ఒకటి" అని నీటిపారుదల, ఫుడ్ %డ% సివిల్ సప్లైస్ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం చెప్పారు మరియు విశ్వసనీయ ప్రైవేటుతో బలమైన భాగస్వామ్యాల ద్వారా ఈ రంగాన్ని విస్తరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెప్పారుఆపరేటర్లు.రవాణా మంత్రి పొన్నం ప్రభాకరతో పాటు లక్డికాపుల్ లోని అయోధ్య జంక్షన్ వద్ద దక్షిణ ప్రయాణాల ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన తరువాత ఆయన మాట్లాడుతున్నారు. సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ మోహన్ ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 17 న అమల్లోకి వచ్చిన తెలంగాణ పర్యాటక విధానం 2025-2030, దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటక రాకలలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచి, రాబోయే ఐదేళ్ళలో కొత్త పెట్టుబడులలో ? 15,000 కోట్ల రూపాయలను ఆకర్షించి, మూడు లక్షలు సృష్టిస్తుందని మంత్రి వివరించారుఅదనపు ఉద్యోగాలు, పర్యాటకం యొక్క సహకారాన్ని రాష్ట్ర జిడిపిలో కనీసం 10% కి పెంచండి.ఈ విధానం ఆధ్యాత్మిక, వారసత్వం, సాంస్కృతిక, సాహసం, వైద్యం, వైద్య మరియు ఆరోగ్యం మరియు పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని, సురక్షితమైన పర్యాటకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు జలపాతాలు, బౌద్ధ సర్క్యూట్లు, ఆధ్యాత్మిక కేంద్రాలు, హెరిటేజ్ స్థలాలు, ఎకో-టూరిజం కవర్ చేసే 27 ప్రత్యేక పర్యాటక రంగాల సృష్టికి ప్రాధాన్యతనిస్తుందిస్థానాలు, వెల్నెస్ సెంటర్లు మరియు క్రాఫ్ట్ గ్రామాలు.రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఐకానిక్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, ప్రాంతీయ రింగ్ రోడ్ వెంట పొడి ఓడరేవులను స్థాపించాలని, గోదావరి మరియు కృష్ణల్లో నది ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించాలని, పట్ట

# మహానగరంలో భారీ వర్షం

## జలమయమైన రోడ్లు, లోతట్టు ప్రాంతాలు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:** నగరంలో భారీ వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతోంది. దీంతో జన సంచారం పూర్తిగా స్థంభించిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, తార్నాక, రామంతాపూర్, అబిడ్స్, చార్మినార్‌లో భారీ వర్షం పడుతుంది. అలాగే మాదాపూర్, జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, బంజారాహిల్స్ సహా పలు ప్రాంతాల్లో కుంభవర్షం కురుస్తోంది. రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది.

## సదరన్ ట్రావెల్స్ కొత్త హెడ్డాఫీస్ ప్రారంభం



**హైదరాబాద్, ఆగస్టు 09( నవభూమి ప్రతినిధి ):** ప్రముఖ పర్యాటక సంస్థ సదరన్ ట్రావెల్స్ కొత్త హెడాఫీస్‌ను నగరంలోని లక్డికాపుల్‌లో ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్ బొగ్గరాపు, పంచాయతీరాజ్ కమిషనర్ సృజన గుమ్మల్ల పాల్గొన్నారు. సదరన్ ట్రావెల్స్ ఛైర్మన్, డైరెక్టర్ వీ. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కొత్త కార్యాలయం పర్యాటక సేవలను మరింత విస్తృతం చేస్తుందని తెలిపారు. 1970లో స్థాపించబడిన ఈ సంస్థ ఇప్పటివరకు 50 లక్షలకుపైగా కస్టమర్లకు సేవలు అందించిందని, 99 శాతం కస్టమర్ సంతృప్తి సాధించిందని చెప్పారు. అలాగే 2000కి పైగా గ్రూప్ టూర్లను విజయవంతంగా నిర్వహించామని వివరించారు. విజయవాడలో 225 గదుల హోటల్, అమరావతిలో కొత్త హోటల్ ప్రాజెక్ట్, హైదరాబాద్‌లో కోర్ట్ యార్డ్ బై మారియట్ హోటల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

## కేటీఆర్‌కు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి మంత్రివర్యులు కేటీఆర్‌కు వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తం చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం ఆమె బంజారాహిల్స్ లోని కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని రోజాదేవి ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం రాఖీ పండుగను సోదర సోదరీల అనుబంధానికి ప్రతీకగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని, ఈ బంధం కేవలం వ్యక్తిగతం మాత్రమే కాకుండా ప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని కూడా ప్రతి బింబిస్తుందని ఆమె పేర్కొన్నారు. కేటీఆర్ సోదరి స్నేహానికి ప్రతిగా రోజా దేవికి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు హాజరయ్యారు

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఎం శ్రేణులు

**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 9 :** కేంద్రం లోని బిజెపిప్రభుత్వంపై దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగాంగా ఎర్రుపాలెం రింగ్ సెంటర్వద్ద సిపిఎంపార్టీమండలకార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన ప్లే కార్డ్ లతో నిరసన ప్రదర్శనచేసి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ బిహార్ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా స్వామ్యాన్ని అణచివేసే కుట్రలో బీజేపీ నేరుగా పాలుపంచు కుంటున్నట్లు తేలింది అన్నారు. మైనారిటీలను, ఎస్సీలను, ప్రతి పక్ష పార్టీల అనుకూల ఓటర్లను లక్ష్యంగా చేసుకునిఓట్లుతొలగించడంప్రజాస్వమ్యం పై దాడన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాల్లో 40శాతం నుండి 60 శాతం వరకు ఓట్ల తొలగింపు జరిగిందన్న వాస్తవంఆందోళనకలిగిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ బలహీనపరుస్తూ, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, ఎన్నికల సంఘాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని తీవ్రంగా ధ్వజ మెత్తరు.

# ఘనంగా కార్పొరేటర్ రాగం జన్మదిన వేడుకలు

■ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి ఆగస్టు 9:** శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయంలో వేద పండితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం తారానగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారి దర్శించుకున్నారు. నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్ స్టన్ క్లబ్ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలకు పలువురు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. గోపీనగర్ బస్తీ అధ్యక్షుడు బి.గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో క్రేన్ తో భారీ గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పలు డివిజన్ల నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, దోకూరి రామ్మోహన్ రెడ్డి, గుర్రపు రవీంద్రరావు, డి.వీరేశం గౌడ్, బద్దం కొండల్ రెడ్డి, బి.సత్యనారాయణ రెడ్డి, రాంచందర్, మారబోయిన రాజు యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, సౌందర్య రాజన్, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల వ్యవస్థ శుద్ధి చర్య: 334 నమోదిత గుర్తింపు లేని

# రాజకీయ పార్టీల తొలగింపు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9 :** 1. దేశంలోని రాజకీయ పార్టీలు (జాతీయ/రాజ్య/నమోదిత గుర్తింపు లేని పార్టీలు ప్రజాప్రతినిధుల చట్టం, 1951, సెక్షన్ 29%ూ% కింద భారత ఎన్నికల సంఘం వద్ద నమోదు అవుతాయి.

2. ప్రస్తుతానికి, దేశంలో 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర పార్టీలు, 2854 నమోదిత గుర్తింపు లేని రాజకీయ పార్టీలు వద్ద ఉన్నాయి. (అనుబంధం: జాతీయ మరియు రాష్ట్ర పార్టీల జాబితా)

3. రాజకీయ పార్టీల నమోదు మార్గదర్శకాల ప్రకారం, వరుసగా 6 సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేయని పార్టీని, నమోదిత పార్టీల జాబితా నుండి తొలగిస్తారు.

4. అదనంగా, ప్రజాప్రతినిధుల చట్టం, 1951, సెక్షన్ 29%ూ% ప్రకారం, పార్టీలు నమోదు సమయంలో పేరు, చిరునామా, పదవిదారుల వివరాలు వంటి సమాచారాన్ని ఇవ్వాలి. వీటిలో ఏవైనా మార్పులు జరిగితే, వాటిని ఆలస్యం లేకుండా ఎన్నికల సంఘానికి తెలియజేయాలి.

5. 2025 జూన్‌లో, భారత ఎన్నికల సంఘం రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులకు పైన నిబంధనల అమలు స్థితి గురించి సాక్షాత్కరణాత్మక పరిశీలన (వెరిఫికేషన్) నిర్వహించమని ఆదేశించింది.

6. ప్రధాన ఎన్నికల అధికారులు దర్యాప్తులు జరిపి, ఆయా కు నోటీసులు జారీ చేసి, వారికి వివరణ ఇవ్వడానికి మరియు వ్యక్తిగత వాదనలు వినిపించడానికి సముచిత అవకాశం కల్పించారు.

7. అనంతరం, ప్రధాన ఎన్నికల అధికారుల నివేదికల ఆధారంగా, మొత్తం 345 లో 334 పార్టీలు పై నిబంధనలకు అనుగుణంగా లేవని తేలింది. మిగతా కేసులను మళ్లీ పరిశీలన కోసం ఆయా ప్రధాన ఎన్నికల అధికారులకు తిరిగి పంపారు.

8. అన్ని వాస్తవాలు మరియు సిఫార్సులను పరిశీలించిన అనంతరం, భారత ఎన్నికల సంఘం 334 ను డిలిస్ట్ చేసింది దీనితో, మొత్తం 2854 %ం%లో 2520 మాత్రమే మిగిలాయి. ఎన్నికల వ్యవస్థను శుభ్రపరిచే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం చేపట్టిన సమగ్ర నిరంతర వ్యూహంలో ఈ చర్య భాగం.

ఈ ఇకపై ప్రజాప్రతినిధుల చట్టం, 1951, సెక్షన్ 29%దీ 29జ% కింద, అలాగే ఆదాయపు పన్ను చట్టం, 1961 ఎన్నికల గుర్తులు (రిజర్వేషన్ మరియు కేటాయింపు) ఆదేశం, 1968 ప్రకారం లభించే ఏవైనా ప్రయోజనాలకు అర్హులు కావు. ఈ ఆదేశంపై ఏదైనా పార్టీ అభ్యంతరం ఉంటే, ఆదేశం వెలువడిన 30 రోజుల్లో భారత ఎన్నికల సంఘానికి అప్పీల్ చేసుకోవచ్చు

# అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

■ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కి రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజ్





**రాజేంద్రనగర్, నవభూమి ఆగస్టు 09,** అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్ దంపతులు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే చేతికి రాఖీ ని కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనగానే అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక ఎంతో గొప్పగా తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నాచెల్లెళ్ల ఆప్యాయతను అనురాగాన్ని పంచుకున్నటువంటి పండుగ రాఖీ పౌర్ణమి అని ఆయన అన్నారు. అన్నా చెల్లెళ్ల బంధం ఎప్పటికి సుఖ సంతోషాలతో ప్రేమ ఆప్యాయతలతో అనురాగాలతో కొనసాగాలని కోరుతున్నామని అన్నారు.

## రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9:** రాఖీ పౌర్ణమి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట కుటుంబ సభ్యులు, అక్కచెల్లెళ్ళు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూకట్పల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకులు పెద్ద ఎత్తున హాజరై రాజేశ్వరరావుకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అనేది సోదర, సోదరి అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. మహిళల భద్రత, గౌరవం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళల సాధికారత కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## నేరేడ్‌మెట్‌లో ఘనంగా జరిగిన రాఖీ పౌర్ణమి వేడుకలు ,రోడ్లమీద ట్రాఫిక్ తో ఇబ్బందులు ఎదుర్కొన్న మహిళలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సోదరీ సోదర అనుబంధానికి ప్రత్యేకంగా నిలిచే రక్షాబంధన్ వేడుకల సందర్భంగా తమ తమ అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు వచ్చే మహిళల కు ట్రాఫిక్ జామ్ తో రోడ్ల మీదనే గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితులు ఎదుర్కొన్నారు. నేరేడ్మెట్ ప్రాంతంలో నివసించే సాఫ్ట్వేర్ ఉద్యోగులు గంగాధరి సాయికిరణ్కుతన సోదరీమణి గంగాధరి స్నేహలత రాఖీ కట్టి ఆశీర్వదించారు

## ముఖ్యమంత్రికి రాఖీ బంధన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్ బృందం, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత , బీసీ కమిషన్ , విద్యా కమిషన్, శిశు సంక్షేమాభివృద్ధి కమిషన్, రైతు కమిషన్ కు చెందిన మహిళా సభ్యులు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు, ఇతర మహిళా నాయకులు



### రాఖీ పూర్ణిమ పర్వదినం సందర్బంగా

# సోదరీసోదరుల రాఖీ పండుగ సంబురం

■ నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికీ ధర్మానికి రక్ష



**ఖైరతాబాద్ ఆగస్టు 09 (నవభూమి ప్రతినిధి)-** ఈరోజు రాఖీ పూర్ణిమ పర్వదినం సందర్బంగా సోదరీసోదరుల రాఖీ పండుగ ఘనంగా జరుపుకుంటారు. చెల్లలు కలిసి తమ్ముడికి రాఖీ కట్టి, అలాగే అందరికీ శు భాకంక్షలు, పండుగ విశిష్టత, భారతీయులు రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్ మరియు రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా వారి బాంధవ్యం కలకాలం నిలవాలని జరుపుకునే పండుగ. అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్న తోడుగా జీవితాంతం ఉంటామని భరోసా ఇచ్చే పండుగ.అన్నా చెల్లెల అనురాగ బంధానికి అక్క తమ్ముళ్ల ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధన్. రాఖీ పండుగ సందర్భంగా ఈరోజుటి కుటుంబీకుల తీపి క్షణాలు, గడిచిన మధురమైన చిన్ననాటి రోజుల సుఖ సంతోషాలను నెమరు



వేసుకున్న, సోదరా సోదరీమణుల కలియకలు.పటాన్‌చెరు కు చెందిన చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ (హైదరాబాద్ యువ పెన్సిల్ చిత్రకారులు) మాట్లాడుతూ,లి శ్రావణ పూర్ణిమ నాడు రాఖీ పండుగ జరుపుకునే ఆచారం వైదిక కాలం నుంచీ ఉంది. రాఖీ పండుగ రోజున అక్కలు, చెల్లెలు తమ అన్నదమ్ములకు రాఖీని కట్టి వారి మీద ఉన్న ప్రేమను ఆప్యాయతలను చూపుతారు. రాఖీ అనేది ఒకరికి ఒకరు రక్షాన బంధనం. జీవన విలువలను రక్షించుకోడానికి సంకల్పం తీసుకునే పండుగ ఇది. హైందవ ధర్మ రక్షణ కోసం ప్రతీయొక్కరు ముందు ఉండాలి. రక్షాబంధనం అంటే రక్షణ కోసం బంధం. ముంజేతికి కట్టే ఆ బంధనం సోదరీసోదరుల పరస్పర విశ్వాసానికి, ప్రేమానురాగాలకూ నిదర్శనం. భారతీయ సంస్కృతికి విశిష్టమైన గుర్తింపునిచ్చే సూత్రం ఈ రక్షాబంధనం. భారతీయ గొప్పతనము, సంకృతి సంప్రదాయాలకు ప్రతీక జరుపుకునే పండుగలు, ఉత్సవాలు ఘనంగా కుటుంబీకులు కలిసి మెలిసి జరుపుకోవాలని ప్రజలను కోరారు.నగసాని జగ్దిష్ ముదిరాజ్ కి అక్క చెల్లెలు - సుజాత, సరిత, బాగ్యశ్రీ, సునీత, రేఖ మరియు చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ (హైదరాబాద్ యువ పెన్సిల్ చిత్రకారులు) వారి అక్కలు, చెల్లెలు- సంధ్య, సౌందర్య ఆరుగురు చెల్లెలు రాఖీ కట్టి ఒకరికి.. ఒకరు.. మిఠాయిలు పంచుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

### బీసీల రిజర్వేషన్ 42శాతం సాధన కోసం

# సకల జనుల పోరాటం సాగిస్తాం

■ అఖీలభారత రాష్ట్ర దళితసేన బిసి జాతీయ అధ్యక్షులు గూడు అయిలయ్యగౌడ్

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 9:(నవభూమి ప్రతినిధి)** బీసీల రిజర్వేషన్ 42 శాతం సాధన కోసం సకలజనుల పోరాటం కొనసాగించాలి బీసీల ఐక్యత చాటి చెప్పుదాం బీసీ వ్యతిరేక బిజెపిని బొంద పెడదాంకాంగ్రెస్ పార్టీ నాయకులుఅఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పిలుపు జగదీర్ గుట్టకుత్బుల్లాపూర్ నియోజక వర్గం జదిరిగుట్టలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ క్యాంపు కార్యాలయంలో బీసీల 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక సమావేశం పద్మశాలి సంఘం అధ్యక్షులు ఏం జనార్ధ అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులగనన జరిపి42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని ఆర్డినెన్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని దీనినివెంటనే బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు చేయకపోతే తెలంగాణ సాధన పోరాట స్ఫూర్తి తీసుకొని బీసీ కుల గణనగురించి మరో సకల జనుల సమ్మెకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు అభినయ అంబేద్కర్ అఖిలభారత




రాష్ట్రీయ దళిత సేన జాతీయ చైర్మన్జైబీరాజునాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ జేఏసీ ఏర్పాటు బీసీ సకలజనుల ఉద్యమం 33 జిల్లాలో నిర్వహిస్తామని అన్నారు ఈ సమావేశంలో అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన ప్రధానకార్యదర్శి బాలరాజు పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి కే అశోక్ అఖిలభారత దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బూదాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవిజే జేమ్స్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు అధ్యక్షులు ఏం జనార్ధన్ కుల సంఘాల నాయకులు దరిపెల్లి యాదగిరి గూడ సాయి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొని ఉద్యమ కార్య చరణ తయారు చేశారు భవిష్యత్తులో బీసీల ఐక్య జేఏసీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాఏర్పాటుచేసిఉద్యమిస్తామని తీర్మానించారు

## స్వామివారు ముత్యాల కవచ అలంకార రూపంతో దర్శనం

**ఎర్రుపాలెం, నవభూమి ,ఆగస్టు9:** తెలంగా ణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి, అమ్మ వార్ల శనివారంముత్యాలకవచ అలంకార రూపంతోభక్తులకుదర్శనమిచ్చారు. ప్రధన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ,అర్చకులు రాజీవ్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా పంచా మృతాలతోసర్వాంగభిషేకం నిర్వహించారు.శ్రావణమాసం, స్వామివారి పుట్టినరోజు సందర్భంగా ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అమ్మ వార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులుఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యం లో కంకణాలధారణ నిర్వహించారు. మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక కల్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులుస్వామివారిని అమ్మవారి ఆలయాలతో పాటుగా వినా



యకుని,ఆంజనేయస్వామి,శివాలయం, అయ్యప్పస్వామి ఆలయాలను దర్శించు కుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.

# జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్లు తెలిపిన ఎన్టీపీసీ బృందం సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల్లో దాదాపు 80 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎంకు వివరించిన ఎన్టీపీసీ సీఎండీ. ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్రంలో 6700 మెగావాట్ల సామర్థ్యానికి అవకాశం ఉందని తెలిపిన ఎన్టీపీసీ బృందం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# జగదీష్ గౌడ్‌కు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన శిరీష సత్తూర్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9 :** రాఖీ పౌర్ణమి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిజగదీష్ గౌడ్‌కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ, ప్రజలకు మంచి మనసున్న అన్నగా ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తున్న జగదీష్ గౌడ్ సహకారం ఎనలేనిదని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి, కార్యకర్తల సంక్షేమానికి ఆయన కృషి అభినందనీయమని అన్నారు. రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమాభిమానాలను బలపరచే పవిత్ర పర్వదినమని, ఈ సందర్భాన్ని ఆనందంగా జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం : మంత్రి పొంగులేటి

**హనుమకొండ-నవభూమి:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు.ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు.

# జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖపై సెక్రటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:** గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి. ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు



చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయి వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసింది ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గం లో ప్రారంభించాం ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, సీఎండీలు, ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

















# ఎంపీ వద్దిరాజుకు రాఖీ కట్టిన చెల్లెలు శీలం లక్ష్మీ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9 :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు చెల్లెలు శీలం లక్ష్మీ రాఖీ కట్టారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం సాయంత్రం లక్ష్మీ తన అన్న రవిచంద్రను బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో కలిసి నుదుట బొట్టు పెట్టి హారతినిచ్చి రాఖీ కట్టారు,పరస్పరం మిఠాయి తినిపించుకున్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే చర్యలు తీసుకోవాలి

## తల్లమల్ల హస్సేన్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9 :** మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మన తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కులాల వారికి తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షనీయమని అభినందనీయమని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్ ఒక ప్రకటనలో తెలిపినారులి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మనవి చేసినారు. 75 సంవత్సరాల స్వాతంత్ర కాలంలో దేశ ఆర్థిక అభివృద్ధికి ఉత్పాదక శక్తులుగా బీసీ కులాల వారు కృషి చేసినారని, మన దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు మెజారిటీ ప్రజలైన బీసీ కులాల కృషిని కేంద్ర ప్రభుత్వం మరవరాదని వారి వెనుకబడుతనాన్ని గుర్తించి బీసీ కులాలను విద్యా, ఉద్యోగ, రాజకీయ, వ్యాపార రంగాలలో అభివృద్ధిలోకి తీసుకు రావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 42శాతంరిజర్వేషన్లు అమలు చేయాలని మాల మహానాడు కమిటీ పక్షాన మనవి చేసినారు .లిభారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేసినారు. ఆనాటి ప్రభుత్వం బీసీల జనాభా లెక్కలు లేవని అనే సాకుతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సహకరించలేదని అందుకు అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ 340 ద్వారా బీసీల రిజర్వేషన్ల కోసం ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరగా అందుకు కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం వలన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన న్యాయ శాఖ మంత్రి కి రాజీనామా చేసిన విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని అన్నారు

# ప్రజా ప్రభుత్వం మహిళలకు రక్షణ

**కుత్బుల్లాపూర్- ఆగస్టు 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి రాఖీ కట్టిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళలు, రాఖీ పౌర్ణమి సందర్బంగా పలువురు కుత్బుల్లాపూర్నియోజకవర్గ మహిళలు కుత్బుల్లాపూర్నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి బాచుపల్లి లోని తన నివాసం వద్ద కలిసి, రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.అనుబంధాల వేడుకను ఆనందోత్సాహలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అక్కా చెల్లెళ్లందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా మహిళల రక్షణ, సంక్షేమం అందుబాటులో ఉంటుందని తెలిపారు





# ఘనంగా 'వరల్డ్ ఇండిజీనియస్ పీపుల్స్ డే'

■ ఆదివాసి, గిరిజన , లాంబాడ, కోయ ,గోండు , చెంచు, కొలం వంటి వివిధ జాతుల ఆధ్వర్యంలో పలు కళారూపాలు ,నృత్య ప్రదర్శన

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:** ఆ కట్టుకున్న గిరిజన సాంప్రదాయ వృత్తులు, నృత్యాలు, వివిధ కళారూపాల ప్రదర్శన ఆనందంతో ఉప్పొంగిన మంత్రులు గిరిజన ఆదివాసి లతో కలిసి బోనం , విల్లు ఎక్కి పెట్టీ , నృత్యం చేసిన మంత్రి సీతక్క డప్పు చప్పుళ్ళు నృత్యాలతో హెూరెత్తిన కొమరం భీమ్ ఆదివాసి భవన్ అడ్లూరి మంత్రి లక్ష్మణ్ కుమార్ కామెంట్స్ : ప్రపంచ ఆదివాసి దినోత్సవం కేవలం ఉత్తమం మాత్రమే కాదు అది గిరిజన జాతి వారి హక్కులను కాపాడే ఒక పండుగ. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు దీన్ని ధీర దినోత్సవం కూడా పిలుస్తారు. ఆదివాసి సమాజం వైభవమైన సంస్కృతి సంప్రదాయాలు సహజ వనరుల పరిరక్షణలో వారి పాత్ర మానవజాతి అందించిన అమూల్యమైన జ్ఞానం వారసత్వాన్ని గుర్తించి గౌరవించడమే ఈ దినోత్సవ లక్ష్యం. 1994 ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. గిరిజనులు ఆదివాసీ ల తినే ఫుడ్ సజ్జలు కొర్రలు ఇపుడు గొప్ప వాళ్ళు , ధనవంతులు అందరూ తింటున్నారు ఎంతో ఆరోగ్యం గా గిరిజనులు ఆదివాసీ లు ఉండే వాళ్ళు ఆదివాసీ లు సాగు చేసుకునే భూముల జోలికి వెళ్లొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు భూముల పై పూర్తి హక్కులు ఉండేలా పట్టాలు ఇస్తున్నారు ఈరోజు పండుగ కాబట్టి తక్కువ మందు వచ్చారు వచ్చే ఏడాది నుంచి 10 రోజుల ముందే ఏర్పాట్లు చేసి 10 వేల మంది తో కార్యక్రమం చేస్తాము గిరిజనులు ఆదివాసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రయోజనము అయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో గోల్డ్ కోయ లంబాడి చెంచు కులం తో పాటు తదితర 32 గిరిజన వర్గాలు నివసిస్తున్నాయి. రాష్ట్ర జనాభాలో 9.08% మంది షెడ్యూల్ తెగల వర్గానికి చెందినవారు. అదిలాబాద్ ఆసిఫాబాద్ భద్రాది కొత్తగూడెం ఖమ్మం మహబూబాద్ ములుగు నాగర్ కర్నూల్ వంటి జిల్లాలో ఎక్కువ షెడ్యూల్ ప్రాంతాలు ఉన్నాయి. డిసెంబర్ 2023 నుండి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సాహసభ్యతమైన నిర్ణయాలు తీసుకుంది ఏడాది కింద రూ. 17,168 కోట్లు కేటాయించడం జరిగింది ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం. అలాగే గిరిజన సంక్షేమ శాఖకు రూపాయలు 6860 కోట్లు కేటాయించడం జరిగింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఇంత భారీ మొత్తంలో కేటాంపు ఇదే ప్రథమం. ప్రపదమంగా అడవి హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కింద ఉన్న భూములకు సోలార్ పంపుల ద్వారా సాగు సౌకర్యం కల్పించడం జరిగింది. వచ్చే మూడేళ్లలో రూపాయలు 12,600 కోట్లు పెంచి రెండు లక్షల రైతులకు ఆరు లక్షల ఎకరాల భూమి కవర్ చేయటం జరుగుతుంది. గిరిజన ఆవాసాలకు రోడ్డు సౌకర్యం కల్పించే ఉద్దేశంతో రూపాయలు 769.54 కోట్లతో 429 సుదూర గిరిజన ప్రాంత ఆవాసాలకు బిటి రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుంది. ఇందులో మూడు ప్రధాన ఐటీడీఏ పరిధిలోని ఉట్నూరు ఏటూరు నాగారం భద్రాచలంలో గల 11 జిల్లాల పరిధిలో 235 ఎస్టి ఆవాసాలకు అలాగే రూ. 297.27 కోట్లతో 193 మైదాన ప్రాంత గిరిజన ఆవాసాలకు రోడ్డు సౌకర్యం కల్పించబడుతుంది.విద్యారంగలో విప్లవాత్మకమైన ఫలితాలు సాధిస్తున్నావా సాధిస్తున్నామని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు గురుకులాలు మరియు ఏకలవ్వై పాఠశాలల ఏర్పాటుతో గిరిజన విద్యకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే 326 ఆశ్రమ పాఠశాలలో 220 పాఠశాలలు 100% ఫలితాలు సాధించాయి. ప్రతిష్టాత్మమైన జై మెయిన్స్ లో 127 మంది ఎన్ఐటీలకు 82 మంది ఐఐటీలకు అర్హత సాధించారు అలాగే లో 62 మంది మెడికల్ సీట్లు సాధించారు. ఐటీడీఏ పరిధిలో 8,750 లకు 13,266 ఇండ్లు , ఇలా రాష్ట్ర రిజర్వ్ కోటా కింద మొత్తం 22, 016 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో 35 మొబైల్ మెడికల్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగింది చెంచు కొలామి కొండారెడ్డి వంటి దూర ప్రాంత గిరిజనుల కోసం ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని 12,478 గిరిజన గ్రామాలకు 100% విద్యుదీకరణ చేయడం జరిగింది. తెలంగాణ లో గత ప్రభుత్వాలు ఏళ్ల తరబడి గిరిజన సంక్షేమాన్ని సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఎనిమిది నెలలోనే ఎన్నో నూతన పథకాలు అమలు చేస్తుంది అందులో భూహక్కుల నుండి విద్య ఆరోగ్యం సంస్కృతి వరకు ప్రతి రంగంలో గౌరవం అవకాశాలు అభివృద్ధికి పెద్దపీట వేసింది.పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క కామెంట్స్ ౧ ఎంత ఎత్తుకు ఎడిగిన ఉన్నత స్థాయి కి వెళ్లిన మన పూర్వ స్థితి , అస్తిత్వం మర్చిపోవద్దు మన తిండి గూర్చి తప్పు గా మాట్లాడేవాళ్ళు పేదోళ్లు వెనుకబడ్డ బడ్డ వాళ్లు తినే ఫుడ్ అని అనేవారు ..ఇప్పుడు అదే తిండి స్టార్ హెూటల్స్ లో రొట్టె, అంబలి బదులుగా సుప్ పేరిట తింటున్నారు .దీని బట్టి అర్థం చేసుకోవచ్చు ..మన పూర్వీకులు ఫుడ్ ఎంతో గొప్పది బలవర్ధకమైందని బయట సమాజానికి ఎంతో దూరంగ ఉన్న మన ఆదివాసీలు ,గిరిజనులు ఎంతో మంచి ఫుడ్ ఆహారాన్ని తిని ఆరోగ్యం గా ఉన్నారు గట్టిగా బలంగా ఉండాలంటే మన ఆదివాసీ ప్రాంతాల్లో బతకాలి. కరోన టైం లో కోట్లు రూపాయలు వున్నా ఆస్తిపరులు ఉన్న వాళు ్ళ చనిపోయారు గ్రామాల్లోఉన్న వారు ఎక్కువ చనిపోలేదు. ట్రైబల్స్ కోసం కు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో చేస్తున్నారు

# మత స్వేచ్ఛ హక్కు కాలరాస్తున్నారు

■ సుప్రీం కోర్టు న్యాయవాది తెహ్మీనా ఆరోరా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:**భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కైన మత స్వేచ్ఛను కాలరాస్తున్నారని సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది. ఏడీఎఫ్ ఇంటర్నేషనల్ ఏసియా అడ్వకసీ తెహ్మీనా ఆరోరా అన్నారు. శనివారం సికింద్రాబాద్లోని సెంటినరీ బ్యాప్టిస్ట్ చర్చిలో సివిల్ రైట్స్ ఇన్సియేటివ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో "భారతదేశంలో మత స్వేచ్ఛ సత్యమా-స్వప్నమా" అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆమె పాల్గొని కీలకోపాన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొంత కాలంగా మైనార్టీల హక్కులను బంగం కలిగించడంతో పాటు దాడులు పెరిగిపోతున్నాయని మేల్కోని సమాయత్తం కాకపోతే భవిష్యత్తులో వారి ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె హెచ్చరించారు. క్రైస్తవుల మీద దాడులు జరిగితే కిందిస్థాయిలో ఉండే వాళ్లే రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలుపుతున్నారని అద్దాల మేడల్లో ఉండే బిషప్స్ వచ్చి అరెస్టులు అయితేనే ప్రభుత్వాల్లో కదలిక వస్తుందని ఆమె సూచించారు. హిందూ మతం నుంచి ఇతర మతాల్లో మారితే రకరకాల ఆంక్షలు పెడుతున్నారని మరి ఘర్ వాపసీ అని వేరే ఇతర మతాల్లోకి మారిన వారిని హిందూ మతంలోకి మర్చేందుకు ఎలాంటి ఆంక్షలు ఎందుకు లేవని ఆమె ప్రశ్నించారు. దేశంలో ఈ సందర్భంగా దేశంలో మత మార్పిడి పేరుతో జరిగుతున్న దాడులు, వివక్ష, న్యాయం కోసం చేసిన పోరాటాలను ఆమె వివరించారు. మరో సుప్రీం కోర్టు న్యాయవాది ఫ్రాంక్లిన్ సీజర్ థామస్ రాజ్యాంగ విరుద్ధంగా హిందు మతం తీసుకున్న దళితుల రిజర్వేషన్లు తొలగిస్తు 1950లో ఇచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వుల గురించి వివరించారు. న్యాయబద్ధమైన డిమాండ్ కోసం దళిత క్రైస్తవులు 75 ఏళ్లుగా పోరాడాల్సిన దుస్థితి వివరించారు. ఈ చట్టం దళితుల వ్యక్తిగత స్వేచ్ఛకు ఉరివేసినట్లుగా ఉందని అన్నారు. 75 ఏళ్ల నుంచి ప్రభుత్వాలు ఈ అంశాన్ని తేల్చకుండా నాన్చుతూ తీవ్ర అన్యాయం చేస్తున్నాయని అన్నారు. సీఆర్ ఐఐ వ్యవస్థాపకులు మాజీ అదనపు డీజీపీ కే బాబూరావు, మాజీ ఐఏఎస్లో శామ్యుల్ ఆనంద్, మిన్నీ మ్యాథ్యూస్లు మాట్లాడుతూ విజేపీ పాలిత రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడి మత మార్పిడి చట్టాలను తయారు చేసి క్రైస్తవులపై హింసను పెంచుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇళ్లలో, చర్చిల్లో ప్రార్ధనలు చేస్తున్నా మత మార్పిడి పేరుతో ఆరెస్టు చేసి నెలల తరబడి జైళ్లలో మగ్గేలా చేస్తున్నారని అన్నారు.



# హైదర్‌నగర్ డివిజన్‌లో రాఖీ పండుగ ఉత్సాహం

**చెల్లి తన అన్న విజయ శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ కట్టేదే రాఖీ**

**రక్షాబంధన్ పండుగ సహోదర భావానికి, ప్రేమానురాగాలకు సంకేతం**

**రాఖీలు కట్టి, హారతులు ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపిన స్థానికులు**






**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9 :** అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ఆప్యాయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. హైదర్ నగర్ డివిజన్‌లో మహిళా సోదరీమణులు గౌరవ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, గౌరవ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుకు రాఖీలు కట్టి, హారతులు ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ అనేది సహోదర భావానికి, ప్రేమానురాగాలకు సంకేతమని అన్నారు. శ్రావణ పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకునే ఈ ఆచారం భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో అనాదిగా కొనసాగుతోందని తెలిపారు. అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్లు పరస్పరం ప్రేమాభిమానాలతో, భరోసా భావంతో ఉండే బంధాన్ని ఈ పండుగ బలపరుస్తుందని పేర్కొన్నారు. అన్నంటే అమ్మలో సగం, నాన్నలో సగమని, చెల్లి తన అన్న విజయ శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ కట్టేదే రాఖీ అని గాంధీ అన్నారు. రాఖీ పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాఖీ వేడుకల్లో హైదర్ నగర్ డివిజన్ మహిళా నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో సోదరీమణులు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్‌కు రాఖీ కట్టిన మహిళలు

**కుత్బుల్లాపూర్-నవభూమి:** రాఖీ పండుగ సందర్భంగా కులమతాల అతీతంగా ముస్లిం సోదరీమణులు 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ కి రాఖీలు శుభాకాంక్షలు తెలిపారు



# ఆగస్ట్ 8 నుండి కరీంనగర్‌లో

## జోయాలుక్కాస్ 'బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో'

**కరీంనగర్, 09 ఆగస్ట్ ( నవభూమి ):** జోయాలుక్కాస్ కరీంనగర్ లో 2025, ఆగస్ట్ 8వ తేదీన ప్రతిష్టాత్మకమైన బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో నిర్వహిస్తోంది. ఈ ప్రసిద్ధి చెందిన ఎగ్జిబిషన్ ఉత్తమమైన డిజైన్ మరియు స్టైల్ ను సంబరం చేస్తోంది, ప్రత్యేకమైన డైమండ్ మరియు ప్రెషస్ జ్యువలరీని అన్వేషించడానికి విలక్షణమైన అవకాశాన్ని అందిస్తోంది. సాహసోపేతమైన బ్రైడల్ రూపకల్పనల నుండి తప్పనిసరిగా ఉండవలసిన సమకాలీన ఆభరణాల వరకు, ప్రదర్శనలోని ప్రతి ఆభరణం ఏదైనా ప్రత్యేకంగా అందించడానికి రూపొందించబడింది. ఈ పరిమితమైన %-%ఎడిషన్ డిజైన్స్ ఎగ్జిబిషన్ సమయంలో మాత్రమే లభిస్తాయి. డాక్టర్. జాయ్ అలూక్కాస్, జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, ఇలా అన్నారు, " మేము బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షోను కరీంనగర్ కు తీసుకురావడానికి ఎంతో సంతోషిస్తున్నాము. జ్యువలరీలో సుసంపన్నమైన అభిరుచితో ఇది ఒక గమ్యస్థానం మరియు ఆధునికత %ఽ% స్టైల్ ను చూపించే కలక్షన్ ను మేము సృష్టిస్తాం. ఇది అందం, భావోద్వేగం మరియు వ్యక్తిత్వం యొక్క ప్రదర్శన. "ప్రత్యేకమైన ఆఫర్ గా, కస్టమర్లు ఈ షో సమయంలో రూ. 1 లక్ష, అంతకంటే ఎక్కువగా ప్రతి డైమండ్ జ్యువలరీ కొనుగోలుతో ఉచితంగా 1 గ్రా గోల్డ్ కాయిన్ ను అందుకుంటారు. ఎగ్జిబిషన్ జోయాలుక్కాస్ కరీంనగర్ షోరూంలో జరుగుతుంది ఆగస్ట్ 24 వరకు పరిమిత సమయం కోసం ప్రణాళిక చేయబడింది



# బాలాజీ నగర్ డివిజన్‌లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9 :** యువజన కాంగ్రెస్ పార్టీ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్‌లో పూల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కలికోట శంకర్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకలుగా యువజన విభాగం ఎల్లప్పుడూ నిలుస్తుందని, పార్టీ ఏ పిలుపునిచ్చినా విజయవంతం చేయడంలో ముందుంటుందని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చేర వేయడంలో యువజన విభాగం ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిఫ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు సుల్తాన్, కూకట్ పల్లి జనరల్ సెక్రటరీ శ్రవణ్, అఫ్సర్, పవన్, చిన్నా, విక్రమ్, అంజి తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# రూ.8.26 కోట్ల అభివృద్ధి పనులకు

## శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ

- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో, శ్రీధర్‌బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అగ్రగామిగా ఉంచుతాం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9 :** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ, అడ్డగుట్ట, ఆదిత్యనగర్, రామ్‌నరేష్‌నగర్ కాలనీల్లో రూ. 8 కోట్లు 26 లక్షల 48 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శనివారం పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అడ్డగుట్టలో రూ. 6.36 కోట్లతో నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ...మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, ఓపెన్‌జిమ్ వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించనున్నట్లు చెప్పారు. ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన రవాణా కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని పునరుద్ఘాటించారు. పనుల్లో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన పనులలో భాగ్యనగర్ ఫేస్ 1 అల్లూరి కాంప్లెక్స్ వద్ద రూ. 39.70 లక్షలతో సీసీ రోడ్లు, అడ్డగుట్ట కాలనీలో రూ. 636.78 లక్షలతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, ప్రగతినగర్ రోడ్డులో ప్రసాద్ హాస్పిటల్ వద్ద రూ. 100 లక్షలతో సీసీ రోడ్లు, రామ్‌నరేష్‌నగర్ కాలనీలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్ల పనులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘ ప్రతినిధులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- ఆగస్టు 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తా లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ యువజన కాంగ్రె స్దాను ఆవిష్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ దేశానికి ఎంతో మంది గొప్పనా యకులను అందించిందని కొనియాడారు. జాతీయ యువజన కాంగ్రెస్ కు ప్రతినిత్యం వహిస్తున్న నాయకులకు, మహిళ నాయకురాలకు,కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ యుఐ మాజీ అధ్యక్షులు కూన రఘు గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ సురేష్,మల్కాజ్గిరి జిల్లా జనరల్సెక్రటరీనిఖిల్సాయి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, జిల్లా యువజన నాయకులు, నియోజకవర్గం యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు. 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడ్చల్లో -మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జెండాని ఆవిష్కరించిన మేడ్చల్ మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్ ముదిరాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్దండపురం సత్యనారాయణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్ మేడ్చల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దండు శ్రీకాంత్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు గుండా శ్రీధర్ కురుమ మండల్ యువజన ప్రధాన కార్యదర్శి బట్టు మధు అభిలాష్ గౌడ్ మనోజ్ అక్రమ్ అమీర్ అఖిల్ రాజు మున్సిపాలిటీలోని యువత పాల్గొనడం జరిగింది

## ఇల్లెందులో ఆదివాసీలకు పోలీసు శాఖ ఘన సన్మానం

**కుత్బుల్లాపూర్- ఆగస్టు 9:**(నవభూమి ప్రతినిధి) ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఇల్లందులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ చంద్రబాను, ఇల్లందు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని, ఆదివాసీ ముఖ్యులకు సన్మానించడం జరిగింది. తర్వాత ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిఎస్పీ చంద్రబాను తదితరులు, సింగరేణి జీఎం, కోరం సురేందర్ తో పాటు నియోజక వర్గ ఆదివాసీ ముఖ్యులందరు బస్టాండ్ వద్ద ఉన్న కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ప్రపంచ ఆదివాసీ లందరికి శుభాకంక్షాలు తెలపడం జరిగింది.

## అడ్డగుట్టలో రూ.6.36 కోట్లు వ్యయంతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్

- ముఖ్య అతిథులుగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు
- నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి రూ.1,650 కోట్ల నిధులు మంజూరు
- అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టేందుకు కృషి





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీలో రూ.6 కోట్లు 36 లక్షల 78 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసులందరికీ అందుబాటులో ఉండే విధంగా, సకల సౌకర్యాలతో ఈ హాల్‌ను నిర్మించామని తెలిపారు. పెళ్లిళ్లు, సమావేశాలు, పుట్టినరోజు వేడుకలు, మహిళా సంఘాల సమావేశాలు వంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా నాణ్యత ప్రమాణాలతో నిర్మించామని అన్నారు. విశాలమైన హాల్, స్టేజ్ పక్కన గదులు, ఆధునిక టైల్స్, పార్కింగ్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించామని వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి రూ.1,650 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టేందుకు కృషి చేస్తామని గాంధీ హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధే లక్ష్యమని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘ ప్రతినిధులు, వాసులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ వేడుకల్లో టీపీసీసీ ప్రతినిధి సత్యం శ్రీరంగం

- రాఖీ పండుగకు కులమత బేధాలు లేవు
- ఆప్యాయత, నమ్మకానికి ప్రతీక రాఖీ పండుగ
- పలువురు మహిళా సోదరీమణులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9:** రక్తసంబంధం లేకపోయినా ఆప్యాయత, స్నేహ బంధంతో అక్కా, చెల్లెళ్లు, అన్న, తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగకు కులమత బేధాలు లేవని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఆయన నివాసంలో ఇంటి ఆడపడుచు సౌమిత్రి రాజ్యలక్ష్మి రాఖీ కట్టి, హారతి ఇచ్చి, స్వీట్లు తినిపించారు. అనంతరం బాలానగర్‌లో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి నివాసంలో జరిగిన రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. ఆప్యాయత, నమ్మకానికి ప్రతీక రాఖీ పండుగ అని, అన్నా, చెల్లెళ్ల బంధం ఎన్నటికీ చెరిగిపోదని సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ఒక అన్నగా, ఒక తమ్ముడిగా ఎల్లప్పుడూ అండగా ఉంటాని రాఖీ కట్టిన ప్రతి సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం 'మహిళా శక్తి' పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మా, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు విజయలక్ష్మి, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## భరత్ నగర్‌లో డిప్యూటీ కమిషనర్ పాదయాత్ర

- వీధి దీపాల సమస్యపై విజ్ఞప్తి చేసినా స్పందించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికుల వినతి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9:** కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్ శనివారం ఉదయం భరత్‌నగర్ కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. శానిటేషన్, ఇంజనీరింగ్, ఆర్టికల్చర్, ఎంటమాలజీ తదితర విభాగాల సిబ్బందితో కలిసి ఆయన కాలనీలోని ఎల్ఐజి గృహ సముదాయాలు, వీధులను సందర్శించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలోని ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు, వేణుగోపాల్, వీరారెడ్డి, స్వాతి, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీధి దీపాల సమస్యపై పలు మార్లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినా, చర్యలు తీసుకోకపోవడంతో పై అధికారులకు సమాచారం అందించి, నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డీసీని కోరారు.

## మాజీమంత్రి మల్లారెడ్డికి రాఖీ కట్టిన మహిళలు









**మేడ్చల్ – ఆగష్టు 9బీ(నవభూమి ప్రతినిధి)** రాఖీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికీ బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గం మహిళా నాయకురాలు,మహిళా కార్యకర్తలు, అభిమానులు రాఖీలు కట్టి స్వీట్‌లు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

## పాల్వంచలో ఘనంగా మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు

**పాల్వంచ ఆగష్టు 9 నవభూమి ప్రతినిధి:** క్రిష్ణ మహేష్ యువసేన ఆధ్వర్యంలో శనివారం సినీనటుడు, సామాజిక సేవకుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నందు ప్రయాణికుల మధ్య కోలాహలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమాన సంఘ నాయకులు మాట్లాడుతూ మహేష్ బాబు కేవలం సినిమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవలో కూడా అగ్రభాగాన నిలిచారన్నారు. 4500 మందికిపైగా చిన్నారులకు గుండె చికిత్సలు చేపించి, ఆయా కుటుంబాలకు దేవుడిగా నిలిచారని కొనియాడారు. ఇవేకాక ఇంకా మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం ప్రయాణికులకు చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ మహేష్ యువసేన జిల్లా అధ్యక్షులు కనగాల రాంబాబు, సీనియర్ అభిమాని రాపాక కాంతరాజు, పట్టణ అధ్యక్షులు పాషా, పట్టణ ఉపాధ్యక్షులు మసూద్, పెద్దిరాజు, కాంపాటి ప్రసాద్, ఫణి, రమేష్, సురేష్, రవీందర్, మహేష్, సంజు తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్‌లో రాఖీ వేడుకలు

**కుత్బుల్లాపూర్– ఆగష్టు 9:(నవభూమి ప్రతినిధి)** సోదర,సోదరీమణుల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకొని ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాలు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళ హారతితోతమ సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని సోదర భావాన్ని తెలిపే రాఖీ పండుగ మరింత ప్రత్యేకమని, నా గెలుపులో ప్రత్యక్షంగా, పరోక్షంగా నా వెంట ఉండి నన్నుప్రోత్సహించే మహిళ మానులందరికీ, మా మహిళా నాయకురాళ్లకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి రాఖీ కట్టిన మహిళ కాంగ్రెస్ అక్కచెల్లమ్మలు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకుమహిళకాంగ్రెస్,కార్యకర్తలు,అక్కచెల్లమ్మ లు పెద్దసంఖ్యలో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే కి కోలాట నృత్యాలు, శంకు ధ్వనులతో స్వాగతం పలికి ప్రతి ఒక్కరు రాఖీ కట్టి ఆశీర్వదించడం జరిగింది.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన అక్కచెల్లమ్మలకు ప్రతి ఒక్కరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.సోదర, సోదరి మణుల అందమైన అనుబంధానికి ప్రతీకగా, ప్రేమతో పరస్పర రక్షణకు ప్రతిరూపం రాఖీ పండుగ మాత్రమే అన్నారు. రాఖీ పౌర్ణమి ద్వారా అక్కచెల్లమ్మలు మీఅందరి జీవితంలో వెలుగులుజిమ్మేలా ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు ,మహిళలు పాల్గొన్నారు రాఖీ పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు, వివిధ పార్టీల మహిళా నాయకురాళ్లు, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,కె.యం. ప్రతాప్ కి కుత్బుల్లాపూర్ గ్రామం లో తన నివాసంలో రాఖీ కట్టి, మిఠాయిలను తినిపించారు.ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళా మణులకు తను ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటానని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. వారి అభివృద్ధికి తోడ్పడతానన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఆడపడుచులకు రాఖీ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్ ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మి, సీనియర్ జర్నలిస్ట్ శివ పార్వతి, మెహబూబీ, మాజీ వార్డ్ మెంబర్ సరస్వతి, ఇమాంబి, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో రావుల శేషగిరి రాఖీ పండుగ సందర్భంగా తన సోదరితో మహిళా నాయకులతో రాఖీ కట్టించుకున్న బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరిలిరాఖీ పండుగ సందర్భంగా కులమతాల అతీతంగా ముస్లిం సోదరీమణులు 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ కి రాఖీలు కట్టి మతసామరస్యానికి చాటుకున్నారు. దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ గారికి రాఖీలు కట్టిన మహిళామణులు దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ఈరోజు రాఖీ పండుగ సందర్భంగా దుండిగల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కి రాఖీలను కట్టాన మహిళలు, మహిళా మణులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రత్యేకగా నిలిచి ఈ రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ రాఖీ కట్టిన అక్కచెల్లెళ్ళు తదితరులు.





























